రెపరెపలాడిన వైఎస్సార్‌సీపీ జెండా

- అన్ని ప్రాంతాల్లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు
- వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- పార్టీ శ్రేణులకు ప్రజాప్రతినిధుల దిశా నిర్దేశం



హిందూపురం: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వేణురెడ్డి, చౌళూరు మధుమతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ తదితరులు

సాక్షి బృందం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌లను కట్ చేసి అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందని కొనియాడారు. పేదలకు మరింత మంచి జరగాలంటే మరోసారి జగనన్నకు పట్టం కట్టాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని సూచించారు.



గుడిబండ: కేక్‌కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శివకుమార్



పెనుకొండలో ..



హిందూపురం: పరిగి బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రొళ్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అగళి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



లేపాక్షిలో....



హిందూపురం: అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి



పరిగి: ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి



అమరాపురం: ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంతరాజు, ఎంపీపీ ఈరన్న తదితరులు



సోమందేపల్లిలో..



మడకశిర: వైఎస్సార్ విగ్రహం వద్ద....



రొద్దంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

క్లుప్తంగా

దీక్షాపరులకు భోజన వసతి



భోజనం వడ్డిస్తున్న బాబయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా

పెనుకొండ: రంజాన్ నేపథ్యంలో ఉపవాస దీక్షలు చేస్తున్న వారికి మంగళవారం బాబయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా ఆధ్వర్యంలో భోజన సౌకర్యం కల్పించారు. సహరీ, ఇఫ్తార్ సమయాల్లో ఆయన నివాసం వద్ద 30 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రత్యేక ప్రార్థనల తర్వాత తాజ్‌బాబానే స్వయంగా భోజనం వడ్డించారు. వంశ పారంపర్యంగా వస్తున్న ఆనవాయితీ కావడంతో ఈ యేడాది కూడా ఉపవాస వేళ భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తాజ్‌బాబా తెలిపారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన



ఆత్మీయ పలకరింపులో మాట్లాడుతున్న చరణ్‌రెడ్డి

పరిగి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు చరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి మండలం గొల్లపల్లి, బీచిగానిపల్లి, వంగలపల్లి, శీగిపల్లి, గణపతిపల్లి, కొత్తపల్లి, పీ నరసాపురం, బీరేపల్లి, ధనాపురం, హొన్నంపల్లి, ఎర్రగుంట, ఊటుకూరు, సంగమేశ్వరంపల్లి, శాసనకోట, కొడిగెనహళ్లి, బిందూనగర్, పెద్దిరెడ్డిపల్లి క్రాస్, మోదా, శ్రీరంగరాజుపల్లి, పరిగి, విట్టాపల్లి, పైడేటి గ్రామాలలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. పేదలకు మరింత జరగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, జెడ్పీటీసీ శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో పోలీసుల కవాతు



సోమందేపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమందేపల్లిలో మంగళవారం బీఎస్ఎఫ్ బలగాలు కవాతు నిర్వహించారు. సీఐ యుగంధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్ఐ విజయ్ కుమార్, ఏఎస్ఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



ఆర్ కుర్లపల్లిలో పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న సీడీపీఓ

రొద్దం: గర్భిణులు, బాలంతలు పౌష్టికాహారం తీసుకుంటే అన్ని విధాలా ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ శాంతలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని ఆర్ కుర్లపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో సూపర్‌వైజర్ అనురాధ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు పోషణ కిట్లు అందజేశారు.

గీతాంజలి ఆత్మహత్యకు టీడీపీ, జనసేన బాధ్యత వహించాలి



గీతాంజలి మృతికి మౌనం పాటిస్తున్న నాయకులు

మడకశిర: గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన బాధ్యత వహించాలని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి, జీబీ శివకుమార్ అన్నారు. వారు మంగళవారం మడకశిరలో పార్టీ శ్రేణులతో కలిసి గీతాంజలి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన సోషల్ మీడియా కార్యకర్తలే కారణమన్నారు. వారి వేధింపులను భరించలేక ఆమె ఆత్మహత్య చేసుకుందన్నారు. జెడ్పీటీసీ సభ్యులు సరోజమ్మ, భూతరాజు, నాయకులు కల్లుమర్రి శ్రీరాములు, నాగభూషణరెడ్డి, నాగభూషణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ రఘునాథరెడ్డి

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ సమావేశం చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ఆధ్వర్యంలో బడ్జెట్ వివరాలను తెలియజేశారు. ఇప్పటి వరకూ ఉన్న నిల్వ నిధులు, మున్సిపల్‌కు రావాల్సిన పన్ను బకాయిలు, ఇతర వసూళ్ల గురించి వివరించారు. అలాగే 2024–25 సంవత్సరానికి మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది జీతాల చెల్లింపు, తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల నిమిత్తం అయ్యే ఖర్చు, ఇతర ఖర్చుల వివరాలను సమావేశంలో చదివి వినిపించారు. 'పట్టణంలో కోర్టు రోడ్డు సమీపంలో ఇష్టారాజ్యంగా దుకాణాలు వేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆ దుకాణాల తొలగింపునకు చర్యలు తీసుకోండి' అని మున్సిపల్ కౌన్సిలర్ రఘునాథరెడ్డి సభదృష్టికి తెచ్చారు. కమిషనర్, చైర్మన్ స్పందిస్తూ ఎస్ఐ రాజేష్‌తో మాట్లాడి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో తాగునీటి పన్నును సవరించడం జరిగిందని, గతంలో ఉన్న పన్నులు కాకుండా ఇళ్లకు ఒక రకంగా, హోటళ్లు, ఆస్పత్రులు, లాడ్జీలు, ఇతర వ్యాపార సముదాయాలకు అధికంగా పన్ను విధించడం జరుగుతుందన్నారు. త్వరలో తింగరాయ చెరువులో 2 బోర్లు వేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్లు సునీల్, నందినిరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు: మండలంలోని 44 వ నంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్‌పోస్ట్‌లో సాధారణ తనిఖీల్లో భాగంగా 48 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. మంగళవారం తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నామన్నారు. మద్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని చెప్పారు.

పరిగి: మండలంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో శ్రీరంగరాజుపల్లికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి నుంచి 80 కర్ణాటక టెట్రా మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. కేసు నమోదు చేసిన అనంతరం నిందితుడిని కోర్టుకు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

మడకశిర: మున్సిపాలిటీ పరిధిలోని వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు రంగస్వామికి మంగళవారం వినతిపత్రం అందించారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి జాప్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు తీసుకొంటామని కమిషనర్ రంగస్వామి హామీ ఇచ్చారు.

మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున అమ్మవారికి సుప్రభాత సేవలు, అంకురార్పణ, కుంకుమార్చన, తులసీ పూజ చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు మూల విగ్రహాన్ని శుద్ధి చేశారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

చిలమత్తూరు: మండలంలోని దేమకేతేపల్లి పంచాయతీ వై.గొల్లపల్లిలో బోరు బావిలో నీరు తగ్గిపోవడంతో నీటి కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని సర్పంచ్ ఈడిగ తిరుమలేష్ దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. దీంతో ఆయన సోమవారం రాత్రి నూతన బోరుబావి తవ్వించారు. నీరు పుష్కలంగా పడటంతో గ్రామంలో నెలకొన్న నీటి సమస్య తీరిపోయింది. గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

అమరాపురం: పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 18 నుంచి జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను డీవైఈఓ రంగస్వామి మంగళవారం పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, హలుకూరు సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఏపీ మోడల్ పాఠశాలలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన డెస్కులు, ఫ్యాన్‌లు, లైటింగ్ తదితర వాటిని పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



తూమకుంట చెక్‌పోస్టు వద్ద పోలీసులకు సూచనలిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

హిందూపురం: రాష్ట్ర సరిహద్దు కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని జాయింట్ కలెక్టర్, ఈఆర్‌ఓ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హిందూపురం నియోజకవర్గంలోని చౌళూరు, సంతేబిదనూర్, రామచంద్రాపురం, తూమకుంట చెక్‌పోస్టు ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తూమకుంట పోలీస్ చెక్‌పోస్టును పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రత, తనిఖీల్లో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి వాహనాన్ని పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ కంజాక్షన్‌కు సూచించారు.

నేడు వైఎస్సార్ ఆసరా, చేయూత చెక్కుల పంపిణీ

మడకశిర: నియోజకవర్గంలోని మూడు మండలాల్లో బుధవారం వైఎస్సార్ ఆసరా, చేయూత మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ హిందూపురం పార్లమెంట్, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్తలు శాంతమ్మ, ఈరలక్కప్ప పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటలకు మడకశిర, మధ్యాహ్నం 12 గంటలకు రొళ్ల, మధ్యాహ్నం 2 గంటలకు అగళిలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

విజయవంతం చేయండి...

అగళి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, ఎంపీపీ రేణుక మంగళవారం సమావేశయ్యారు. బుధవారం ఆసరా, చేయూత సభకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఉషశ్రీచరణ్ హాజరవుతున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.

'మేము సిద్ధం– మా పోలింగ్ బూత్ సిద్ధం'

గుడిబండ: మండలంలోని వివిధ సచివాలయ కేంద్రాల్లో 'మేము సిద్ధం– మా పోలింగ్ బూత్ సిద్ధం ' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశించారు. ప్రచారానికి సంబంధించిన సామగ్రిని బూత్ కమిటీ కన్వీనర్లకు, కార్యకర్తలకు అందజేశారు.

అగళి: మండల పరిధిలోని నరసంబుది, ఆలుడి గ్రామాల్లో మేము సిద్ధం – మా బూతు సిద్ధం కార్యక్రమాని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్రప్ప, మడకశిర బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ శివన్న , సర్పంచ్ బసవరాజు, సుజాత, ఎంపీటీసీ నింగమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

బదిలీ ఎస్ఐకు సన్మానం

పరిగి: మండలంలో ఎస్ఐగా పని చేసి ఇటీవలే బదిలీపై వెళ్లిన నరేంద్రను మంగళవారం పోలీసులు ఘనంగా సత్కరించారు. ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎస్ఐ జయలత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర సేవలను కొనియాడారు.

వ్యక్తికి గాయాలు

పెనుకొండ రూరల్: ఆటో అదుపు తప్పడంతో ఓ వ్యక్తి గాయపడిన సంఘటన పెనుకొండ సమీపంలో చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి పెనుకొండ నుంచి కియా పరిశ్రమ వైపు ఐదుగురు ప్రయాణికులతో ఆటో బయలు దేరింది. అయితే పెద్దచెరువుకట్ట అంజనేయస్వామి రైల్వేగేటు వద్ద ఆటో అదుపుతప్పి చెట్టును ఢీ కొంది. ఈ ఘటనలో ఎస్ఐఎస్ సెక్యూరిటీ గార్డు గాయపడగా ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో మెట్ట భూముల్లో పండ్ల తోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. 5 ఎకరాల్లోపు ఉన్న చిన్న సన్నకారు రైతులు మామిడి, చింత, నల్ల నేరేడు, జామ, దానిమ్మ, సపోట, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్ తదితర తోటల పెంపకానికి ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మంజూరైన రైతులకు మూడు సంవత్సరాల పాటు మెయిటెనెన్స్ ఖర్చు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మెట్ట భూముల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ పత్రాల పంపిణీ

హిందూపురం: హిందూపురంలో ప్రారంభించనున్న పీఎన్‌జీ గ్యాస్ సరఫరాకు సంబంధించి ఉచిత గ్యాస్ కనెక్షన్ పత్రాలను చైర్‌పర్సన్ ఇంద్రజ వినియోగదారులకు అందజేశారు. పట్టణంలోని 19వ వార్డులో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ విశ్వనాథ్, డీఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్యం పరికరాల చోరీ

అమరాపురం: మండలంలోని మద్దనకుంట గ్రామానికి చెందిన రైతు కామరాజు, రంగప్పలకు చెందిన బిందు సేద్యం పరికరాలతో పాటు కేబుల్ చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. తమ పొలంలో తోటలకు నీరు కట్టడానికి బిందు సేద్య పరికారాలను ఏర్పాటు చేశామన్నారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

నేడు రొద్దంలో 'ఆత్మీయ పలకరింపు'

రొద్దం: మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో మంత్రి ఉషశ్రీచరణ్ భర్త శ్రీచరణ్ బుధవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు సానిపల్లి గ్రామం నుంచి ర్యాలీ ప్రారంభిస్తామన్నారు. ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛమైన నీటిని అందించడమే లక్ష్యం

హిందూపురం: వైఎస్సార్ సుజల పథకం ద్వారా ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని 1వవార్డు ఇందిరమ్మ కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న వైఎస్సార్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్‌ను కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మల్లికార్జునతో కలసి చైర్మన్ పరిశీలించారు. ట్రయల్ రన్ కింద స్థానికులకు మినరల్ వాటర్‌ను టిన్నుల్లో అందించారు.

ప్రేమజ్యోతికి 'కర్ణాటక రత్న' ప్రశస్తి



ప్రశస్తి అందుకుంటున్న ప్రేమజ్యోతి

పావగడ: తాలూకాలోని ఇంద్రబెట్ట గ్రామానికి చెందిన డాక్టర్ ప్రేమ జ్యోతి ప్రతిష్టాత్మక కర్ణాటక రత్న ప్రశస్తిని అందుకున్నారు. మైసూరులో దుర్గా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ప్రశస్తి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమెకు ప్రశస్తిని అందించి సత్కరించారు. సామాజికంగా అణచివేతకు గురైన ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు సామాజిక సేవలను గుర్తించి ప్రశస్తి అందించినట్లు దుర్గా ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం ప్రేమజ్యోతి బెంగళూరులోని సంత జోసెఫ్ యూనివర్సిటీలో సహోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.

గోరంట్లలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న దృశ్యం

గోరంట్ల: స్థానిక ఎస్‌పీవీఎం డిగ్రీ కళాశాలలో మంగళవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో డిగ్రీ కళాశాల , ఐటీఐ కళాశాల, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు మొత్తం 42 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రవికుమార్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.